కొండపోచమ్మ ప్రాజెక్టు వద్ద భారీ భద్రత

ప్రాజెక్టు వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

మర్కుక్, జనవరి 13 (ప్రభాతవార్త): కొండపోచమ్మ ప్రాజెక్టులో ఇటీవల జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు ప్రాజెక్టు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కొండపోచమ్మ సాగర్‌లో నీటి లోతు ఎక్కువగా ఉందని, ఇందులో మొసళ్ళు తిరుగుతున్నాయని, నీటిలోకి దిగడం, చేపలు పట్టడం నిషేధించడం జరిగిందని ఫ్లెక్సీలో వ్రాయడం జరిగింది.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

ఘనంగా భోగి పళ్ల సంబరాలు

రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 13, ప్రభాతవార్త: పట్టణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. సోమవారం భోగి పండుగను ఆనందాలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే ప్రతి ఇంటిముందు రంగురంగుల ముగ్గుల తో అలంకరించి, కొత్త చిన్నపాటి కుండలలో పాలు పొంగించి వేడుకలుజరుపుకున్నారు. అంతేకాకుండా చిన్నారులకు నెత్తిన భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. ఐదేళ్లలోపు పిలల్లకు భోగి రోజున కొత్త వస్త్రాలు వేసి, సాయంత్రం దిష్టి తీసి భోగిపళ్లు పోయడం ఆనవాయితీగా వస్తుంది. భోగి పళ్లకోసం రేగుపండ్లు, చెరుకు గడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలను చిన్నారుల నెత్తిన పోస్తారు.

శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ నగేష్

ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

-మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త: ఆ మహాశివుని ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తలతూగాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం భోగి పండుగ సందర్భంగా మెదక్ మండలంలోని ముద్దాయికుంట శివాలయాన్ని అదనపు కలెక్టర్ దర్శించుకున్నారు. వేదపండితులు శివలింగానికి అభిషేకం నిర్వహించి ఆశీర్వచనం కల్పించారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఆ పరమశివుని ఆరాధిస్తే అష్టైశ్వర్యాలు కలుగుతాయని, హర హర మహాదేవ.. శంభో శంకర అనగానే బోలా శంకరుడు ఆ పరమశివుడని భక్తుల కోరిన కోరికలు తీరుస్తాడని, పరమశివుని ఆరాధిస్తే మోక్షం సిద్ధిస్తుందని అన్నారు.

ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సోమవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని..పసిడి పంటలతో పరిడవిల్లాలన్నారు. భోగిపండగ అందరికీ భోగాభాగ్యాలు ప్రసాదించాల న్నారు. సంక్రాంతి సందర్భంగా ఎగరవేసే పతంగుల పట్ల చిన్నారులపై తల్లి తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

-వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 13 (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రజలకు, గజ్వేల్ నియోజక వర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని, ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని, ఆయురారోగ్యాలు అష్టఐశ్వర్యాలు భగవం తుడు ప్రసాదించాలని, సిరిసంపదలతో తులతూగాలని, పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు.

సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలి

ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, జనవరి 13 ప్రభాతవార్త: మెదక్ జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగభాగ్యాలతో తులతూగాలని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని, గాలిపటాలు ఎగరేసే సమయం లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

సంక్రాంతి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలి

మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, జనవరి 13 ప్రభాతవార్త:

మెదక్ జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం.పద్మదేవేందర్‌రెడ్డి మకరసంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరిసంపదలతో, భోగభాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసి సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

జాతర ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి : ఆంజనేయులుగౌడ్

నర్సాపూర్, జనవరి 13, ప్రభాతవార్త : జాతర ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో జరుగుతున్న కేతకి భ్రమరాంబమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయులు గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులను నిర్వాహకులు ఘనస్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతోపాటు ప్రజలు ఐకమత్యంగా కలిసి ఉంటారన్నారు. మల్లన్నస్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్త, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్, శివ ప్రసాద్‌గౌడ్, క్రిష్ణగౌడ్, సుధీర్‌కుమార్‌గౌడ్, ఆంజనేయులు, నగేశ్, నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.


కేతకి భ్రమరాంబమల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,నాయకులు తదితరులు

బిఆర్ఎస్ పాలనలోనే గిరిజనుల అభివృద్ధి

మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు

జహీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: బిఆర్ఎస్ హయాంలోనే గిరిజనుల అభివృద్ధి వేగంగా జరిగిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలం ఉప్పరపల్లి తండాలో కొనసాగుతున్న మోతి మాత జాతరకు హరీష్‌రావు హాజరై అమ్మవారికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, పార్టీనాయకులతో కలసి మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హరీష్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో జాతర మోతిమాత ఆలయ ప్రాంగణం లో కమ్యూనిటీ భవనం, తాగునీటి వసతి, రహదారి, విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకివచ్చాక గిరిజనులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయాలేదని ఎద్దేవచేశారు. బిఆర్ఎస్ హయాంలో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 10 శాతం రిజర్వేషన్‌తో విద్య, ఉద్యోగాలలో గిరిజనులకు అవకాశం కల్పించామన్నారు. తండాలు గ్రామ పంచాయతీలుగా చేసి తాగునీటి వసతులు కల్పించామని గుర్తుచేశారు. గిరిజన బంధును అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందన్నారు. గిరిజన బంధును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ అమలు చేసినట్లుగా ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చేసిన హామీలను అమలుచేయాలని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వడం ఏడాది పూర్తయినా అమలు చేయలేదని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

ఆలయంలో మాజీ మంత్రి పూజలు...

మోతిమాత ఆలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, చింత ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రిని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు కిషన్‌రావు పవర్, అధ్యక్షుడు కేసుసింగ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి గోపాల్, నాయకులు శంకర్ నాయక్ మాజీ మంత్రిని, జహీరాబాద్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, చింత ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఏర్పుల నరోత్తంలను శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి,గుండప్ప, విజయ్‌కుమార్, రామకృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, తట్టు నారాయణ, వెంకటేశం, నరసింహులుయాదవ్, నామారవికిరణ్ పాల్గొన్నారు.


బొమ్మ మహేష్‌గౌడ్‌ను కలిసిన పుట్ట నర్సింగరావు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నర్సింగరావు

గుమ్మడిదల, జనవరి 13 ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్‌గౌడ్‌ను శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో నాయకులు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చర్చించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పుట్ట నర్సింగరావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం చేసిందేమీలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అభివృద్ధికి 6 గ్యారెంటీలతో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఇతర పార్టీల నాయకులు ప్రభ్నుత్వాన్ని నడపకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించినా భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అలాగే రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డ్‌లు, ఇందిరమ్మ గృహాలు బ్రహ్మాండంగా నిర్మించి నిరుపేదలకు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిన్నారం బ్లాక్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షుడు పడ్డే కృష్ణ, శివానంద్, పడమటి మహిపాల్ రెడ్డి, రాజిరెడ్డి, గోరెమియ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించడంలేదని మున్సిపల్ కార్మికుల నిరసన

రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 13, ప్రభాతవార్త : రామాయంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు విధులు బహిష్కరించి నిరసన సోమవారం చేపట్టారు. ఈనెల మొదలై 13 రోజులు గడుస్తున్నా తమకు వేతనాలు చెల్లించడం లేదన్నారు. ఊరంతా పండుగ చేసుకుంటుంటే, మేముమాత్రం పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వేతనాలు చిల్లించి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఫీఎఫ్ డబ్బులు చెల్లించడం లేదని పేర్కొన్నారు. కాగా కార్మికులకు సీఐటీయూ నాయకురాలు బాలమణి మద్దుతు తెలుపుతూ, కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు.

విధులు బహిష్కరించి నిరసన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మాట్లాడుతున్న హరీష్ రావు

అసత్య ప్రచారాలతో కాలం గడుపుతున్న రేవంత్ సర్కార్

మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు

సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 13 ప్రభాతవార్త : రాష్ట్రంలో టిఆర్ఎస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల నిర్మాణాలపై, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తుందని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని ఖండించారు. దీనిపై చర్చకు తాను సిద్ధమని డిప్యూటీ సీఎం సిద్ధమా అని ప్రశ్నించారు.సోమవారం సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో 4వేల కోట్లు ఖర్చు చేసి, ఆరు లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందించామని హరీష్‌రావు అన్నారు. చర్చకు ఖమ్మం రావాల్నా, మదిరా రావాల్నా, ప్రగతి పనికి రావాల్నా అని ప్రశ్నించారు. చర్చలో నేను మాట్లాడినది,తప్పయితే క్షమాపణ కోరతానని అన్నారు. అన్ని పథకాలలో కోతలు చేస్తున్నారని. రైతు భరోసా, రుణమాఫీ, కౌలు రైతు, ఉపాధి కూలీలకు 12,000, వడ్లకు బోనస్ అన్నింటిలో కోతలు విధిస్తున్నారని దుయ్యబట్టారు. రెండు లక్షలకుపైగా రుణం ఉన్న రైతులు సిఎం మాటనమ్మి అప్పులుచేసి బ్యాంకులలో అప్పులు కట్టుకున్నారని, అయినా వారికి ఇప్పటివరకు రుణమాఫీ కాలేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు సమావేశంలో సంగారెడ్డి జహీరాబాద్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీగోదాదేవి రంగనాయకుల కళ్యాణం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లా కేంద్రంలోని మోహినపుర వెంకటేశ్వర ఆలయంలోని శ్రీనివాస ద్యానమందిరంలో సోమవారం శ్రీగోదాదేవి రంగనాయకుల కళ్యాణం కనుల పండువగ నిర్వహించారు. వేదమంత్రాలతో అర్చకులు కళ్యాణాన్ని నిర్వహించగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణం అనంతరం గోవిందానామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థప్రసాదాలు అందించారు.

గోదా కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

గజ్వేల్ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు లేవు

పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్, జనవరి 13 (ప్రభాతవార్త):

గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు లేవని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. ఏ నామినేటెడ్ పదవి ఇచ్చినా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసేవారికి ఇచ్చామని,అందరికీ ఒకేసారి నామినేటెడ్ పదవులు ఇవ్వడం సాధ్యం కాదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసినవారికి పదవులు దక్కాయని చెప్పారు. ఇంకా కొంత మందికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జిల్లాలో అహర్నిశలు కృషి చేస్తుంటే గ్రూపు రాజకీయాలకు తెరలేపడం సరైందికాదన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ కోసం గజ్వేల్ నియోజకవర్గంలో కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు రానున్న ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామన్నారు. జెడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసేవారికి కట్టబెడతామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో అందరం కలిసి పనిచేద్దామని, కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేస్తామని వివరించారు.రానున్న రోజుల్లో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ ఆంక్షరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నాయకులు సమీర్, జంగం రమేష్‌గౌడ్, నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, ఆయా మండలాల పార్టీ బాధ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, శ్రీనివాస్, కిష్టాగౌడ్, రవీందర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, విజయలక్ష్మి సత్యనారాయణ, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, ఏఎంసి డైరెక్టర్లు హరినాథ్‌గుప్త, కరుణాకర్‌రెడ్డి, యాదగిరి, నాయకులు మహిపాల్‌రెడ్డి, గుంటుకు శ్రీనివాస్,జహీర్, రమేష్‌గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, జగ్గయ్యగారి శేఖర్, సారిక శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, శివులు, అంజాగౌడ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

ఇందిరమ్మ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న మీసం మహేందర్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

డిసిసి ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్

చిన్నకోడూరు, జనవరి 13, ప్రభాతవార్త : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిసిసి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొండపాక విజయ్‌కుమార్ అన్నారు. చిన్నకోడూరులో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. గత బిఆర్ఎస్ సర్కారు అవినీతికి పాల్పడిందని ప్రజా పాలన ప్రభుత్వంలో నిజమైన పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కారించారు. సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ రాజేష్, నాయకులు కొమ్ము ప్రశాంత్, సందబోయిన పర్శరాములు, భూపతిరెడ్డి, గణేష్, కొమ్ము ఎల్లయ్య, పుచ్చాకాయల వెంకటరెడ్డి, నారాయణ, ఎల్లారెడ్డి, మల్లేశం, భాస్కర్, కొరిమి రాజు తదితరులు పాల్గొన్నారు.

హత్నూరలో దీక్ష స్వీకరించిన శివస్వాములు

హత్నూర జనవరి 13 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన హత్నూర శివాలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా ఆంజనేయులు గురుస్వామి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన శివ భక్తులు హత్నూర శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం శివదీక్షను స్వీకరించారు. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి వరకు శివదీక్ష మండల కాలం ఉదయం సాయంత్రం శివ ఆలయంలో పూజలు నిర్వహించనున్నట్లు గురుస్వామి తెలిపారు.

దగ్ధమైన యంత్రాలు

షార్ట్ సర్క్యూట్‌తో ప్లాస్టిక్ ఇండస్ట్రీ దగ్ధం

-3 కోట్ల రూపాయల ఆస్థి నష్టం

వెల్దుర్తి, జనవరి 13 ప్రభాతవార్త: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి మండలంలోని కుకునూరు గ్రామంలోగల శ్రీసాయి సంతోషి రేణుక ప్లాస్టిక్ ఇండస్ట్రీ దగ్ధమై సుమారు 3 కోట్ల రూపాయల ఆస్థి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. బాధితుల కథనం ప్రకారం... కుకునూరు గ్రామ సమీపానగల శ్రీసాయిసంతోషి రేణుక ప్లాస్టిక్ ఇండస్ట్రీలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి యంత్రాలు, ఇతర సామాగ్రితోపాటు రెండు బైకులు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలిపారు. ఇది గమనించిన స్థానికులు నర్సాపూర్‌లోని అగ్నిమాపక దళానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక దళం వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే ఇండస్ట్రీలోని యంత్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. యంత్రాలు, సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో రూ. 3 కోట్ల ఆస్థి నష్టం జరిగిందని యజమానులు తెలిపారు. ఈ ఫ్యాక్టరీపై పది కుటంబాలు ఉపాధి పొందేవని, ఒక్కసారిగా అగ్ని ప్రమాదానికి గురి కావడంతో బాధితులను బోరుమన్నారు. ప్రభుత్వం స్పందించి బాధితులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనా భారీ అగ్ని ప్రమాదం జరగడంతో నష్టం వాటిల్లిన ఇండస్ట్రీని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ..ఇద్దరికి తీవ్ర గాయాలు

ములుగు, జనవరి 13 (ప్రభాతవార్త):

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన తునికిబొల్లారం వద్ద జరిగింది. ములుగు మండలం తునికిబొల్లారం ఆర్‌అండ్ ఆర్ కాలనీ నుండి పంటి మామిడి వైపు వెళ్తున్న టివిఎస్ ఎక్సల్ వాహనాన్ని పంటిమామిడి నుండి బొల్లారం వస్తున్న మరొక వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఇరు వాహనాలపై వెళ్తున్న బహిలంపూర్ గ్రామానికి చెందిన నీరుడి మల్లేష్ కాలు విరుగగా, గువ్వ యాదగిరి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

కొల్చారం, జనవరి 13ప్రభాతవార్త: మండలకేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో చోరీకి పాల్పడి అమ్మవారి ముక్కు పుడక, హుండీ లోని నగదును ఎత్తుకెళ్లిన నిందితులను కొల్చారం పోలీసులు శుక్రవవారం పట్టుకున్నారు. ఈ మేరకు సోమవారం ఎస్ఐ మహమ్మద్‌గౌస్ వివరాలు వెల్లడించారు. ఈనెల 10వ తేదీన శుక్రవారం రాత్రి కొల్చారంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో చోరీ జరగగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఫింగర్ ప్రింట్స్, సేకరించిన ఇతర సమాచారం ఆధారంగా దొంగతనానికి పాల్పడింది పాత నేరస్థులే అని గుర్తించారు. మెదక్ పట్టణంలో నిందితులు దూదేకుల అఫ్సర్, గోవింద్‌గారి ప్రవీణ్‌లను పట్టుకొని వారినుంచి సొత్తును రికవరీ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ మహమ్మద్ గౌస్

తెలంగాణ తొలిదశ ఉద్యమనేత మర్రి చెన్నారెడ్డి

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

మర్రి చెన్నారెడ్డి కి నివాళులర్పిస్తున్న తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: తెలంగాణ తొలిదశ ఉద్యమనేత డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. సోమవారం మర్రి చెన్నారెడ్డి జయంతి సందర్భంగా ఆయన ఘాట్ వద్ద పుష్పగుచ్చం ఉంచి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఎందరో యువతకు ఆదర్శంగా నిలవటమే కాకుండా, మాలాంటి ఎందరో న్యాయవాదులకు స్ఫూర్తి నిచ్చారని అన్నారు.

పార్టీ పునర్‌వైభవానికి కృషి చేద్దాం

-టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్‌గౌడ్

టీడీపీలో చేరిన మైనారిటీ నాయకులు

ముషీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: పార్టీ పునర్వైభవానికై అందరం కలసి కట్టుగా పనిచేద్దామని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాంపల్లి తెలుగుదేశం నాయకులు ఎంఏ సిద్ధిక్ ఆధ్వర్యంలో పలువురు మైనారిటీ నేతలు టీడీపీలో చేరారు. వారిని పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం అరవింద్ కుమార్ గౌడ్, సాయిబాబాలు మాట్లాడుతూ యువతకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని, యువత తమదైన పాత్ర పోషించి ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, విఠల్, కట్టరాములు, వినోద్, ఎస్ఎం లయీఖుద్దీన్, రబ్బాని పాల్గొన్నారు.

ఇండ్లు లేని పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి : కొంతం దీపిక

ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మోండా కార్పోరేటర్ కొంతం దీపిక, బిజెపి నేత చిన్న వీరయ్య తదితరులు

కంటోన్మెంట్,జనవరి 13 ప్రభాతవార్త: రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న ఇండ్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్‌కు మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా కన్వీనర్ నందుల చిన్న వీరయ్య, బస్తీ నాయకులు రౌతు రాజయ్య, ఎస్.బాలనర్సింహ్మ, పి.రవి, ఎండి.బాషా, ఎన్.శేఖర్, నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

కంటోన్మెంట్, జనవరి 13 ప్రభాతవార్తః ఎస్సీ వర్గీకరణలో సుప్రిం కోర్టు తీర్పును ప్రతి ఒక్కరు గౌవించాలని కంటోన్మెంటు నియోజవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి రొట్టెల సునీల్ మాదిగ అన్నారు. కంటోన్మెంట్‌లో లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం. విజయరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ బస్తి నాయకులు పరశురాములు, తాటికాయల యేసురత్నం, సుంచు బాలనరసింహ, తాడూరి అంజయ్య, భాస్కర్, లింగం, అశోక్, వెంకటయ్య కంసాని బాబు, జాన్, శివ, రవి, ప్రశాంత్‌లు పాల్గొన్నారు

పర్వదినాలు మన సంస్కృతిని భావి తరాలకు అందిస్తాం

- మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్

మణికొండ మున్సిపాలిటీలో ముగ్గుల పోటీలను తిలకిస్తున్న చైర్మన్ నరేందర్ ముదిరాజ్.

నార్సింగి, జనవరి 13 ప్రభాతవార్త :

పర్వదినాలు మన సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందిస్తాయని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల విజేతలకు చైర్మన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ హిందువులు జరుపుకునే ప్రతీ పర్వదినం వెనుకాల ఓ ఆరోగ్య సంబంధమైన రహస్యం దాగి ఉంటుందన్నారు. బోనాలు, బతుకమ్మ, దసరా, ఉగాది, సంక్రాంతి ఇలా అన్ని పర్వదినాలు మన ఆరోగ్యంను కాపాడుకునేందుకు ఉపకరిస్తాయన్నారు. ఇళ్లముందు ఆవు పేడతో సాంపిడి వేయడం, ముగ్గులు వేయడం, ఇంటికి మామిడాకులతో తోరణాలు కట్టడంలో కూడా సైన్స్ దాగుందన్నారు. ఆవు పేడలో, ముగ్గులో, మామిడాకులలో సూక్ష్మ క్రీములను నాశనం చేసే శక్తి ఉందని ఆధునిక శాస్త్రవ్తేలు సైతం అంగీకరించారన్నారు. ప్రతీ ఒక్కరూ ఎవరి సంస్కృతిని వారు ఆచరిస్తూనే, ఇతరుల సంస్కృతిని గౌరవించాలని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో పెద్ద ఎత్తున బాలికలు, యువతులు పోటీ పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పుర ప్రముఖులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి గొంతులు,లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయంతం చేయాలి : ఆసునీల్ మాదిగ

కంటోన్మెంట్,జనవరి 13 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 7వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టనున్న వేల గొంతులు, లక్షడప్పుల కార్యక్రమాన్ని విజయంతం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన ర్యాలీకి ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి రొట్టెల సునీల్ మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో న్యాయం,ధర్మం ఉందన్నారు. అంబేద్కర్ కల్పించిన ఎస్సీ రిజర్వేషన్లను 59 ఉప కులాలు లబ్ధి పొందేందుకు వర్గీకరణ చేపట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్తాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ చేపట్టిన వెయ్యి గొంతులు,లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయంతం చేసేందుకు ప్రతి మాదిగ బిడ్డ ఎంస్సీ ఉపకులాలందరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు పరశరాములు, తాటి కాయల

రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

యేసు రత్నం, సుంచు బాల నర్సింహ్మ, తాడూరి అంజయ్య, భాస్కర్, లింగం, అశోక్, వెంకటయ్య, జోడి బ్రదర్స్, కంసాని బాబు, జాన్, నర్సింగ్, కె.బాబు, హరిక్రిష్ణ, శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో ప్రసాదరావు కళా ఖండాలు

చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త: ప్రముఖ హస్త కళాకారిణి డా.పాశం కమల ప్రసాదరావు సృష్టించిన కళా ఖండాలు అంతర్జాతీయ స్థాయి లో వున్నాయని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. సోమవారం ప్రముఖ హస్త కళాకారిణి డా.పాశం కమల ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హర్‌ఆర్ట్ గ్యాలరీని సందర్శించిన సందర్భంగా డాక్టర్ కె.వి.రమణాచారిని సత్కరించారు. డా.పాశం కమల ప్రసాదరావు సృష్టించిన వైవిధ్యభరిత,అద్భుత హస్త కళారీతులు,ఎందరో మహిళలకు ఆదర్శమని అన్నారు. ఆర్ట్ గాలరి కళారూపాలను తిలకించిన రమణాచారి కమల ప్రసాదరావు సృష్టించిన కళా ఖండాలు అంతర్జాతీయ స్థాయి లో వున్నాయని కొనియాడారు. తనకు జరిగిన సన్మానికి ఆర్ట్ గాలరి పాలక వర్గానికి ధన్య వాదాలు ,కళా కారిణి కి రమణాచారి అభినందనలు తెలిపారు కార్యక్రమంలో హర్ ఆర్ట్ గ్యాలరి ప్రజాసంభంధాల చైర్మన్ సంస్కృతిరత్న డా. కె .ధర్మారావు, హర్ ఆర్ట్ గ్యాలరి కమిటీ అధ్యక్షులు అమరకాంత రెడ్డి ,ఉపాధ్యక్షులు కరుణాకర్,కార్యదర్శి మహిపాల్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి

ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారిని సత్కరిస్తున్న హర్ ఆర్ట్ గ్యాలరి నిర్వాహకులు యం.డి పివిఎస్.ప్రసాదరావు, డైరెక్టర్ ,డా కమల ప్రసాదరావు

శ్రీనివాస రావు, కిన్నెర రఘురాం, సమైక్య భారతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందుని బోధనలు, భావాలు ముందు తరానికి అందించాలి : మధుసూదనాచారి

చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త: భారతీయ యువతను అద్భుతంగా ప్రభావితం చేసిన స్వామి వివేకానందుని బోధనలు, భావాలు ముందు తరానికి అందించాలని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పేర్కొన్నారు. సోమవారం మహేష్ చంద్ర చారిటబుల్ ట్రస్టు మరియు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ లోని కళా వెంకట దీక్షితులు కళావేదిక నందు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా అవార్డు గ్రహీతలు నర్ల సురేష్, డాక్టర్ నల్లతీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ రాధ కుసుమ, మిరియాల లక్ష్మి, ఆమంచ అంజయ్య, వీణ సింగ్, రసపుత్ర రజని, దాసరి వంశీ కుమార్, కుందా భాస్కర్, ఆలియా భాను, డాక్టర్ మేడిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్.మధుసూధన్ రావులను " స్వామి వివేకానంద స్ఫూర్తి అవార్డు" శాలువా, మొమెంటో, మాల, ప్రశాంసాపత్రం, మెడల్ తో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ సభా

ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

ధ్యక్షులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో సినీ దర్శకులు డాక్టర్ నిట్టల గోపాల కృష్ణ, రిటైర్డ్ డిప్యూటి రిజిస్ట్రార్ ఎస్. వేణుగోపాల శర్మ, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కన్సల్టెంట్ వి.వి.మహేశ్వర రావు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడతా : శంకర్ మాదిగ

ఎమ్మార్పీఎస్ ఖానాపూర్ గ్రామ కమిటీ నూతన కార్యవర్గం దృశ్యం

నార్సింగి, జనవరి 13 ప్రభాతవార్త : మాదిగల అభ్యున్నతికి అహర్నిషలు కష్టపడుతానని ఖానాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులు పెద్దపులి శంకర్ మాదిగ పేర్కొన్నారు. సోమవారం గండిపేట మండల ఇంచార్జి పొట్లగారి గణేష్ ఆధ్వర్యంలో ఖానాపూర్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఖానాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పెద్దపులి శంకర్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఎర్రోళ్ల ర్కకాశ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా డప్పు రవీందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా రామేశ్వరం పోచయ్య, కార్యదర్శిగా గడ్డం రాజు మాదిగ, కోశాధికారిగా లింగంపల్లి ఆనంద్, ప్రచార కార్యదర్శిగా కొండకళ్ల కృష్ణ మాదిగ, సభ్యులుగా చిట్కరి యాదయ్య, రామేశ్వరం నర్సింగ్‌రావ్, డప్పు కృష్ణ, సమన్ మాదిగలను ఎంపిక చేశారు. ఈ ఎంపిక కార్యక్రమానికి మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సిహ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కృష్ణలు ముఖ్య అతిథిలుగా వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలుగా ఉన్న మాదిగలంతా ఐక్యంగా ఉంటేనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో మరింత మంది మాదిగలు రాణించాల్సిన అవసరం ఉందన్నారు. నిరుపేద మాదిగ విద్యార్థుల ఉన్నత విద్యలకు చేయూతనిచ్చేందుకు సిద్దంగా ఉన్నామని వివరించారు.

గాలిపటాలను అందజేసిన కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

అఫ్జల్‌గంజ్,జనవరి 13 ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాలు బిజెపి నాయకులతో కలిసి గాలిపటాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రశేఖ ర్,మయూర్,అమర్‌సింగ్,రఘు కాంబ్లె, రాజ్ కుమార్, మహేష్, నర్సింగ్, రవి,సందీప్ తదితరులు పాల్గొన్నారు

సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలను అందచేస్తున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

వైభవోపేతంగా గోదా సమేత రంగనాథస్వామి కల్యాణం

చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయంలో గోదా సమేత రంగనాథస్వామి కళ్యాణం ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.రాజేంద్రనాథ్ కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్,ఈవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 14న మకర సంక్రమణ పర్వదినోత్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం, 15న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని, భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు.

వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో గోదాకల్యాణం

గోదా కళ్యాణోత్సవాన్ని నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి జనవరి 13 ప్రభాతవార్త:

ధనుర్మాసోత్సవాల సందర్భంగా వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాల సందర్భంగా గోదాకళ్యాణం సోమవారం రాత్రి వైభవోపేతంగా నిర్వహించారు. లయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

మకర సంక్రాంతి రోజు ముగియనున్న అన్నదాన కార్యక్రమం

బాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న అన్నదాన కమిటి సభ్యులు ఎన్.జగదీష్‌గుప్త

అఫ్జల్‌గంజ్,జనవరి 13ప్రభాతవార్త:

భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా శబరిమలై అయ్యప్పస్వామి ధర్శనం కోసం వచ్చిన అయ్యప్పస్వాములకు అన్నదానం చేస్తున్నారు.శబరిమలైలోని నీలక్కల్‌లో ప్రత్యేక అన్నదాన శిభిరాన్ని ఏర్పాటు చేసి గత వారం రోజులనుంచి అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్నట్లు భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి అన్నదాన సబ్ కమిటి ప్రతినిధులు ఎన్.జగదీష్, కె.రాజు, ఎం.శ్రీనివాస్,నర్సింగ్‌లు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బాస్‌అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణగురుస్వామి,ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రాకేష్‌కోశాధికారి అనిల్‌నాయర్,కె.రాజేశ్వర్‌లపర్యవేక్షణలో బాస్ కార్యాలయం సన్నిధానంలో సుమారు 41రోజుల పాటు మాల ధరించి అయ్యప్ప ధీక్ష చేపట్టిన స్వాములకు అన్నదానం చేయడం కూడా జరిగిందన్నారు.దాతలు ఇచ్చిన నిత్యావసర సరుకులను ప్రత్యేకలారీలో నీలక్కల్‌కు తరలించి అక్కడ ఏడు రోజులుగా అల్పాహారం,అన్నప్రసాద పంపిణి చేస్తున్నట్లు వివరించారు.ప్రస్తుత తరుణంలో ట్రావన్‌కోబోర్డు భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితికి అన్నదానం చేసే అవకాశం కల్పించడం ఎంతో సంతోషదాయకమన్నారు.గత పదహారు సంవత్సరాల నుంచి అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు.అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదనిపేరొ క్కన్నారు. ప్రతిరోజు 50వేలమంది అయ్యప్పస్వాములకు అన్నదానం చేస్తున్నామన్నారు.14వ జనవరితో ముగిస్తుందన్నారు.ఈ సమావేశంలో అన్నదానం సబ్ కమిటి ప్రతినిధులు విజయేందర్‌రెడ్డి,నర్సింగ్, నరేష్‌పటేల్,కృష్ణ,వై.అశోక్ కుమార్,ఎం.శ్రీనివాస్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత చైనీస్ మాంజాపై స్పెషల్ డ్రైవ్

చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:

నిషేధిత చైనీస్ మాంజాపై స్పెషల్ డ్రైవ్, విక్రయించడం రవాణా చేయడం కోసం పాల్పడుతున్న వారి పట్ల చట్టపరంగా తీసుకుంటామని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ హెచ్చరించారు. సోమవారం పోలీసుస్టేషన్ పరిధి లోని నెహ్రూనగర్, పాలమూరుబస్తీ, జవహర్‌నగర్‌లో పతంగులు ఎగురవేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులు వివరించారు. అనంతరం పతంగులు విక్రమిస్తున్న షాపులను తనిఖీలు చేసి చైనా మంజా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చైనీస్ మాంజాను నిషేధించడం జరిగిందని, చైనీస్ మాంజా ఉపయోగం వల్ల చాలా ప్రమాదం అని, వీటిని విక్రయించినా, వినియోగించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాపిడితో పూసిన సింథటిక్ నైలాన్ స్ట్రింగ్ పౌడర్డ్ గ్లాస్ లేదా మెటల్ వంటి పదార్థాలు, ప్రజల భద్రతకు గణనీయమైన నష్టాలను కలిగిస్తాయని, వన్యప్రాణులు, పర్యావరణం. అనేక ప్రాంతాలలో నిషేధాలు ఉన్నప్పటికీ, దాని లభ్యత, గాలిపటాల పండుగలు ఇతర కార్యక్రమాల సమయంలో ఉపయోగించడం తీవ్రమైన ఆందోళనలను పెంచుతూనే ఉంటాయన్నారు. ఇప్పటికే స్థానిక నివాసితులు, మాంజా కొనుగోలు చేసే వినియోగదారులతో అనేక అవగాహన సమావేశాలు నిర్వహించామన్నారు.

చైనా మంజాపై స్పేషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ తదితరులు

బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో బోగి మంటల వద్ద యువకుల సందడి

అన్ని కుల మతాల వారు కలిసి మెలిసి ఉండాలి

-ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్

బహుమతులు అందిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.సుధాకర్

చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త: ముగ్గులలో కలిసి వున్న రంగుల లాగానే మన దేశంలో వున్న అన్ని కుల మతాల వారు కలిసి మెలిసి ఉంటేనే అందం అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.సుధాకర్ అన్నారు. చిక్కడపల్లి లో సుర్యనగర్ బస్తిలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ రంగవళ్లులకు బహుమతులు అందించే కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ డి.సుధాకర్ బహుమతులు అందించి ప్రసంగించారు. ఈ పోటీలకు న్యాయవాది యమునా గౌడ్, మంజుశ్రీ, రతనారావు, డాక్టర్ లక్షానాయుడు లు జడ్జీలు గా వ్యావహ రించారు. డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ పండుగలు మనలో అందరిలో ఆత్మీయ భావం ఒకరి నొకరు అర్థం చేసుకోవడానికి ఉపయోగ పడాలే కాని మతాలను విడదీయడానికి కాదని అన్నారు. సంక్రాంతి పండుగను అందరు ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా గాలిపటాలను ఎగురవేసే వారు జాగ్రత్తగా ఉండాలని కోరారు. .ఆప్ మహిళా నాయకురాలు అడ్వకేట్ యమునా గౌడ్,జావీద్ షరీఫ్, సురేందర్, ఎస్ యెన్ రెడ్డి, ఆహాసాన్ అబ్బాస్, అజీం, లాక్షా నాయుడు, విశాలి, అర్షిత, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

ఐకాన్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి, జనవరి 13 ప్రభాతవార్త : వివిధరంగాల్లో సమాజంలో అత్యుత్తమ సేవలందిస్తున్న సామాజిక ధృక్పథం కలిగిన వారి నుండి ఐకాన్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ దరఖాస్తులు కోరుతున్నట్లు విలేకరులకు సంస్థ అధ్యక్షురాలు డా. సరోజిని అమ్మ తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో 20వ ఉదయం సోమవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వివేకానంద ఐకాన్ అవార్డ్స్, రెబల్‌స్టార్ కృష్ణంరాజు, నందమూరి తారక రామారావు, బాక్సర్ మహమ్మద్‌అలీ ఐకాన్ అవార్డులను ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. ఈ అవార్డులకు సంఘ సంస్కర్తలు, నటులు, ఉపాధ్యాయులు, రైతులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు, కళాకారులు, సాహితీవేత్తలు, న్యాయవాదులు, కులవృత్తులు, టీవి కళాకారులు, పండితులు, పురోహితులు, పర్యావరణవేత్తలు, దర్శక నిర్మాతలు, ప్రొఫెసర్లు, వివిధ మాస్టర్లు తదితర అన్ని కళలు రంగాల్లో నైపుణ్యం కలిగినవారు అర్హులను ఆమె పేర్కొన్నారు.

జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులుగా పత్తి సతీష్

కుత్బుల్లాపూర్, జనవరి 13 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా చింతల్ డివిజన్‌కు చెందిన పత్తిసతీష్ నియమితులయ్యారు. ఈసందర్భంగా చింతల్ డివిజన్ వివేకానంద నగర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నిరంతరం పార్టీకి కట్టుబడి పనిచేసిన వారికి మంచిగుర్తింపు కేవలం భారతీయ జనతాపార్టీలోనే లభిస్తుందన్నారు. పార్టీలో క్రింది స్థాయి నుండి గుర్తింపు లభిస్తుందనడానికి తాను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికకావటమే నిదర్శనమన్నారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషిచేస్తానని తెలిపారు. తనకు ఇంతటి గుర్తింపు వచ్చిందన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు : సిఐ రాంబాబు

మాంజాను తనిఖీ చేస్తున్న ముషీరాబాద్ సీఐ రాంబాబు

ముషీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ముషీరాబాద్ సీఐ రాంబాబు హెచ్చరించారు. సోమవారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు పతంగుల షాపులలోని మాంజాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నగర పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మాంజా షాపులలో తనిఖీలు చేపట్టామని, చైనా మాంజా వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్న కారణంగా దానికి ఎవరూ విక్రయించకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే పోలీసులకు తెలియచేయాలని సూచించారు. ఈ తనిఖీలలో ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు పతంగులను పంపిణీ చేసిన సంతోష్ రెడ్డి

యువతకు పతంగులను పంపిణీ చేస్తున్న సైనికులు సంతోష్ రెడ్డి

నాచారం, జనవరి 13 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాజీ సైనికులు కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి సంతోష్ రెడ్డి, ఎస్ఎస్ఎస్ యువసేనా ఆధ్వర్యంలో యువతకు వందలాది పతంగులను ఉచితంగా పంపిణీ చేశారు. నాచారం వైజయంతి థియేటర్, హెచ్ఎంటీ కమాన్ వద్ద పతంగులను పంపిణీ చేశారు. యువకులు ఇండ్లపై పతంగులను ఎగురవేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పండుగను ప్రశాంతంగా, సంతోషంతో జరుపుకోవాలని కోరారు.

మంద జగన్నాథం మృతి తీరని లోటు

అత్తాపూర్ జనవరి13,ప్రభాతవార్త : మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాథం మృతి రాష్ట్రానికి తీరని లోటు


మాట్లాడుతున్న అత్తు

సర్కారుపై విమర్శలు చేస్తే చూస్తూ ఉరుకోం

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

సిద్దిపేట రూరల్, జనవరి 13, ప్రభాతవార్త : అధికారం కోల్పోయిన తర్వాత మాజీమంత్రి హరీష్‌రావుకు ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప చేసే దేమిలేదని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేటలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం పోయిన తర్వాత వ్యవసాయ కూలీలు, తక్కువ భూమి ఉన్న పేదలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. 10 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించి అప్పుల కుప్పలు చేసిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుం దన్నారు. సిద్దిపేట పట్టణంలోని 1340లో ప్రభుత్వ భూమిని కాజేసిన బిఆర్ఎస్‌నాయకుల అక్రమాలు త్వరలో బయటపెడతామన్నారు. బిఆర్ఎస్ హయాంలో రాష్ట్ర సంపదను దోచుకుతిన్న కల్వకుంట కుటుంబ సభ్యులు జైలుకు వెళ్లడం ఖాయమని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారుపై ఆర్థం, పర్థం లేకుండా ఆరో పణలు, విమర్శలు చేస్తే చూస్తూ ఉరుకోమన్నారు. సమావేశంలో నాయ కులు మధు, గయాజుద్దీన్, సలీం, రాకేష్, ఫయాజ్, నజ్జు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

మాట్లాడుతున్న ఎస్ఐ

కోహెడ, జనవరి 13, ప్రభాతవార్త : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్స వాలలో భాగంగా మండల పరిధిలోని పెద్దసముద్రాల గ్రామంలో సోమ వారం ఎస్ఐ అభిలాష్ ప్రజలు, ఆటో డ్రైవర్లు, యువకులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబం ధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. వాహనం నడిపే సమయంలో కాగితాలను వెంట తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరులో...

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా చిన్నకోడూరులో ఎస్ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో వాహనాదారులకు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బాలకృష్ణ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం నేరమన్నారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో మండలం లోని వివిధపార్టీల నాయకులు, మీసం మహేందర్, పర్శరాములు, వెంకట్ రెడ్డి, ఐలయ్య, మల్లేశం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి : శ్రీనివాస్

టాస్‌వేసి క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, జనవరి 13, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా కారుల్లో దాగిఉన్నప్రతిభను వెలికి తీయడానికి టోర్నీలు ఎంతో ఉపయోగ పడతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని మర్రిముచ్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తురాయి నవీన్, మండల ఆర్గనైజర్ సెక్రెటరీ జంగని రవి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీని ఆయన టాస్ వేసి ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడ స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తా యన్నారు. కార్యక్రమంలో వాలాద్రి అంజిరెడ్డి, లింగంపల్లి కనకరాజు, సార్ల లింగం, దండ్యాల వెంకటనరసింహారెడ్డి, ఎల్లయ్య యాదవ్, చింతల రమేష్, ఉప్పల వంశీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ గోదారంగనాయక స్వామి కళ్యాణం

శ్రీ గోదా రంగనాయకస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

వర్గల్, జనవరి 13 (ప్రభాతవార్త): మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి క్షేత్రంలో సోమవారం శ్రీగోదా రంగనాయకస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయం నుండి శ్రీ గోదారంగనాయకస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా హీరా బాయమ్మ తోటలోకి తీసుకెళ్లి పచ్చని వనంలో ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో కళ్యాణ వేడుకను వేద పండితులు, అర్చకుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా జరిపించారు. కళ్యాణ వేడుకకు వివిధ ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి విశ్వనాథ్‌శర్మ,సిబ్బంది సుధాకర్, పాండు, నరేందర్, శ్రీపతి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బిజెపి మండల అధ్యక్షుడిగా కావలి ఐలయ్య

గుమ్మడిదల, జనవరి 13 ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం అన్నారం గ్రామానికి చెందిన కావలి ఐలయ్యను గుమ్మడిదల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా శనివారం నాడు అధికారికంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండలంలోని తోటి నాయకులతో కలిసిమెలిసి ఉండి గుమ్మడిదల మండలంలో ప్రతి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీని అతిపెద్ద పార్టీగా బలోపేతం చేస్తానని తెలిపారు.

కార్వాన్ లో...రంగురంగుల ముగ్గుల పోటీలు

మెహిదీపట్నం, జనవరి 13, ప్రభాతవార్త: కార్వాన్ కాంగ్రెస్‌పార్టీ మహిళా అధ్యక్షురాలు మామిడి మాధవి ఆధ్వర్యంలో సోమవారం కార్వాన్ సబ్జి మండిలోని వీర అభిమన్యు కల్చర్ అసోసియేషన్ ప్రాంగణంలో స్థానిక మహిళలకు సంక్రాంతిపండుగను పురస్కరించుకొని ముగ్గులపోటీలను నిర్వ హించడం జరిగింది. ఈసందర్భంగా స్థానికమహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధరంగులతో కూడిన తీరొక్క ముగ్గులను వేశారు. కార్యక్రమంలో వీర అభిమన్యు కల్చర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుడుమని సదానంద్, ప్రధాన కార్యదర్శి సడబోయిన శ్యామ్ సుందర్, గంగాపుత్ర సంఘం మహిళ సలహాదారులు బాద. రాజ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ గొప్పతనాన్ని చాటిన మహనీయుడు వివేకానంద

విజేతలకు నగదు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

గుమ్మడిదల, జనవరి 13 ప్రభాతవార్త:

ప్రపంచ దేశాలకు భారత దేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుమ్మ డిదలలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీలు చివరి నిమిషంవరకు హోరాహోరీగా ఉత్కంఠ గా సాగాయి. అనంతరం సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథు లుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ హాజరై విగ్రహావిష్కరణ నిర్వహించారు.

క్రీడా పోటీలు అభినందనీయం.. ఎమ్మెల్యే

సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన క్రీడాపోటీలు అభినందనీయమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు.స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ యువతను ప్రోత్సహించే విధంగా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

మహనీయుడు స్వామి వివేకానంద : అప్పల ప్రసాద్

ప్రపంచానికి భారత దేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచదేశాలకు భారతదేశ సాం స్కృతి, సాంప్రదాయాలను గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు.

మూడు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన క్రీడా పోటీలు..

సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని గుమ్మడిదలలోని ప్రాథ మిక పాఠశాలలో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ వాలీబాల్, కబడ్డీ పోటీలు చివరి నిమిషం వరకు నువ్వా నేనా అన్నట్లుగా హోరాహోరీగా కొనసాగాయి. ప్రతి మ్యాచ్‌లోనూ ప్రత్యర్థి టీమ్‌లు చివరి నిమిషం వరకు పోరాడాయి. కాగా కబడ్డీ పోటీలో మొదటి విజేతగా పిచ్చన్నగారి శ్రీనివాస్‌రెడ్డి యూనియన్ బ్యాంక్ టీం నిలిచింది. రెండో విజేతగా రైతు సం ఘం టీం నిలవగా, మూడోవిజేతగా పిఎన్ఆర్ టీం, నాలుగో విజేతగా కుత్బుల్లాపూర్‌కి సంబంధించిన టీం నిలచింది. అలాగే వాలీబాల్ పోటీల్లో మొదటి విజేతగా పటాన్‌చెరు పట్లోళ్ల ఆదిత్యరెడ్డి టీం నిలువగా, రెండవ విజేతగా వర్తక సంఘం ఆకుల సత్యనారాయణ టీం, మూడో విజేతగా పిఎన్ఆర్ టీం, నాలుగవ విజేతగా మైత్రి ఫౌండేషన్ టీంలు నిలచాయి. గెలుపొందిన మొదటి విజేతకు రూ.50 వేలు, రెండవ విజేతకు రూ. 30 వేలు, మూడో విజేతకు రూ. 15 వేలు, నాలుగో విజేతకు 10 వేల రూపాయల నగదు బహుమతులను అందజేశారు.

భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు

సీజీఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా క్రీడాపోటీలు నిర్వహించేందుకు సహకరించిన సీజీఆర్ ట్రస్ట్ సభ్యులకు, గుమ్మడిదల మండల వివిధ పార్టీల అఖిలపక్ష నాయకులకు, యువజన, వివిధ సంఘాల నాయకులకు, యువకులకు, క్రీడాకారులకు ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక అభినందన లను తెలియజేశారు. సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ చిమ్ముల లలితనరసింహారెడ్డి, ట్రస్ట్ ముఖ్యసభ్యులు చిమ్ముల దేవేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, దేవాలయ కమిటీ అధ్య క్షుడు పడమటి లక్ష్మారెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు పొచ్చుగారి మోహన్‌రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, జిన్నారం వెంకటేష్ గౌడ్, నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, నాయ కులు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం

నర్సాపూర్, జనవరి 13, ప్రభాతవార్త:

నర్సాపూర్‌మండలంలోని గొల్లపల్లిలోగ్రామంలో వెలిసిన శ్రీకేతకి భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో ఆలయనిర్మాణ దాత, నిర్వాహకులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు సామూహిక సత్యనారాయణ వ్రతాలు, పూజాకార్యక్రమాలు నియమనిష్ఠలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో జరిగే బ్రహ్మోత్స వాలకు శ్రీశ్రీ మదనానందసరస్వతిస్వామి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, శివ్వంపేట మాజీజెడ్పిటిసి పబ్బ మహేష్‌గుప్తలు హాజరయ్యి, శ్రీమల్లికార్జున స్వామివారి పూజలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి వేదపండితులు హరిప్రసాద్‌శర్మ, ఆలయనిర్మాణ దాత నిర్వాహకులు వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్‌తోపాటు గ్రామ మాజీసర్పంచ్ బోయిని కృష్ణ, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, శివ్వంపేట మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, వాల్‌దాస్ అరవింద్‌గౌడ్, ఉదయ్‌గౌడ్, రామాగౌడ్, శివ్వంపేట రాములుగౌడ్, నాగభూషణం, భక్తులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

-ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, జనవరి 13, ప్రభాతవార్త:

తెలంగాణా సంప్రదాయమైన మకరసంక్రాంతి పండుగను పురస్కరించుకొని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రజాప్రతి నిధులకు, నాయకులకు, కార్యకర్తలతోపాటు ప్రజలందరికీ, రైతులకు మకర సంక్రాంతి సందర్భంగా భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ మూడురోజులపాటు మకరసంక్రాంతి సంబరాలను ఆనందోత్సవాలతో జరుపు కోవాలని సూచించారు.

మండలస్థాయి ముగ్గుల పోటీలు

చిన్నశంకరంపేట, జనవరి 13, ప్రభాతవార్త:

సంక్రాంతి పర్వదినంసందర్భంగా మండలపరిధి గవ్వలపల్లిలో మాజీ సర్పంచి మంగాదేవి ఆధ్వర్యంలో సోమవారం క్రీడాకారులకు క్రికెట్‌పోటీలను నిర్వహిం చారు. మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందించనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యాదవరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు యాదవరావు

బ్రహ్మోత్సవాలు, జాతరలు భక్తిమార్గాన్ని పెంపొందిస్తాయి

భక్తులకు ప్రవచనాలు ప్రభోదిస్తున్న శ్రీశ్రీ మాధవానందసరస్వతీస్వామి

నర్సాపూర్, జనవరి 13, ప్రభాతవార్త:

దేవాలయాల్లో బ్రహ్మోత్సవాలు, గ్రామాల్లోని ఆలయాలలో జాతరలు ప్రజలకు భక్తిమార్గాన్ని పెంపొందిస్తాయని శ్రీశ్రీ మాధవానందసరస్వతీస్వామి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలపరిధిలోని గొల్లపల్లిగ్రామంలో శ్రీకేతకి భ్రమరాంబికమల్లికార్జునస్వామి ఆలయములో ఆలయనిర్మాణ దాత, నిర్వాహకులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీకేతకి భ్రమరాంబికమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు ఆయన హాజరయ్యి ప్రవచ నాలు ప్రభోదించారు. ఈసందర్భంగా శ్రీశ్రీ మాధవానందసరస్వతి మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికచింతన కలిగి భక్తిమార్గంలో నడవాలన్నారు. ప్రతిమనిషి భగవన్ నామస్మరణతో జీవితాన్ని సార్థకం చేసుకోవాలని ఆయన భక్తులకు ప్రబోధించారు. ఈకార్యక్రమంలో ఆలయపూజారి, వేదపండితులు హరిప్రసాద్‌శర్మ, ఆలయనిర్మాణ దాత నిర్వాహకులు వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్‌తోపాటు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, శివంపేట మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్‌గుప్తా, వాల్‌దాస్ అరవింద్‌గౌడ్, ఉదయ్‌గౌడ్, రామా గౌడ్, శివంపేట రాములుగౌడ్, నాగభూషణం, భక్తులు పాల్గొన్నారు.

శ్రీమల్లికార్జునుడికి పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్

శ్రీమల్లికార్జునస్వామికి పూజలుచేసిన మున్సిపల్‌చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు

నర్సాపూర్, జనవరి 13, ప్రభాతవార్త:

నర్సాపూర్ మండల్ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీకేతకి భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయములో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్పగారి అశోక్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ శ్రీమల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయనిర్మాణ దాత నిర్వాహకులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇలాంటి బ్రహ్మోత్స వాలు చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో హాజరై శ్రీమల్లికార్జునస్వామి కృపకు పాత్రులై సుఖసంతోషాలతో, సిరిసంపదలతో విలసిల్లాలని ఆయన మల్లికార్జున స్వామిని వేడుకున్నారు ఈకార్యక్రమంలో ఆలయపూజారి, వేదపండితులు హరిప్రసాద్ శర్మ, ఆలయనిర్మాణ దాత నిర్వాహకులు వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్‌తోపాటు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వాల్‌దాస్ అరవింద్‌గౌడ్, ఉదయ్ గౌడ్, రామాగౌడ్, శివంపేట రాములుగౌడ్, నాగభూషణం, భక్తులు, పజలు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీసంప్రదాయాలకు అద్దం పడుతున్న సంక్రాంతి సంబరాలు

-గజ్వేల్‌లో ఘనంగా కైట్ ఫెస్టివల్
-ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్‌లో కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ టౌన్, జనవరి 13, ప్రభాతవార్త:

సంస్కృతీసంప్రదాయాలకు సంక్రాంతి సంబరాలు అద్దం పడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం గజ్వేల్ పట్టణంలో కైట్ ఫెస్టివల్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతి పర్వదినాలలో చిన్న, పెద్ద తేడాలేకుండా గాలిపటాలు ఎగురవేయడం ప్రత్యేక తగా నిలుస్తున్నట్లు స్పష్టంచేశారు. ముఖ్యంగా తెలుగురాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సంతోషాల మధ్య గడుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అయితే మూడురోజులపాటు జరుపుకునే సంక్రాంతిపండు గను కుటుంబసభ్యులతో ఆటపాటలతో సందడి చేసుకోనున్నట్లు చెప్పారు. గోదావరిజిల్లా కోడి పందాలకు పెట్టిందిపేరని, అయితే ఆర్థికంగా నష్ట పోతుండడంతో తెలంగాణ ప్రాంతంలో ప్రభుత్వం నిషేధించినట్లు పేర్కొన్నారు. అత్యంత ప్రమాద కరమైన చైనామాంజా వినియోగించి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ మాజీచైర్మన్ మడుపు భూం రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్‌చైర్మన్ ఆంజ్జరెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్‌పట్టణ ప్రధానకార్యదర్శి నక్క రాములుగౌడ్, సీనియర్‌నాయకులు సమీర్, జంగం రమేష్‌గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, ఆయామండలాల పార్టీబాధ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, శ్రీనివాస్, కిష్టాగౌడ్, రవీందర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, విజయలక్ష్మి సత్యనారాయణ, మజీద్‌కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, ఏఎంసి డైరెక్టర్లు హరినాథ్‌గుప్త, కరుణాకర్‌రెడ్డి, యాదగిరి, నాయకులు మహిపాల్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, జహీర్, రమేష్‌గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, జగ్గయ్యగారి శేఖర్, సారిక శ్రీని వాస్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, శివులు, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకార్యవర్గానికి నియామకపత్రం అందజేస్తున్న జిల్లాఅధ్యక్షుడు కృష్ణ

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

మర్కుక్, జనవరి 13 (ప్రభాతవార్త): ఎమ్మార్పీఎస్ మర్కుక్ మండల నూతన కమిటీని సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ఇంచార్జ్ బొమ్మని మహేష్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు ముండ్రాతి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 20న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సన్నాహక సమావేశానికి మందకృష్ణ మాదిగ హాజరవు తున్నట్లు తెలిపారు. అనంతరం గుండెపోటుతో మృతిచెందిన మాజీ ఎంపి డాక్టర్ మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రోళ్ల నర్సింలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొండి రమేష్, ప్రధాన కార్యదర్శి బక్కోళ్ల శరత్‌బాబు, అధికార ప్రతినిధి ఎల్కంటి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు మరిగళ్ల ప్రసాద్, కార్యదర్శి శేఖర్, సహాయ కార్యదర్శి స్వామి, బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు పరమేశ్, ప్రభాకర్, అనిల్, భాను, కుమార్, శ్రీనివాస్, సత్యం, ప్రభుదాస్, బిక్షపతి పాల్గొన్నారు.

కోహెడ ఆదర్శ పాఠశాల కరెస్పాండెంట్‌కు డాక్టరేట్

కోహెడ, జనవరి 13, ప్రభాతవార్త : చెన్నైలో సౌత్ వెస్టర్న్ అమెరికన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహించినకార్యక్రమంలో కోహెడ ఆదర్శ పాఠ శాల కరెస్పాండెంట్‌కు డాక్టరేట్ అందజేశారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీఆదర్శ హైస్కూల్ కరెస్పాండెంట్ అశోదఅంజయ్య ఎంపికయ్యారు. 13 ఏళ్లుగా విద్యారంగంలో కళాశాల, పాఠశాల స్థాయిలో చేస్తున్న సేవలకు యూనివర్శిటీ నిర్వాహకులు గౌరవ డాక్టరేట్‌తో సత్కారించారు.

బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

కొల్చారం, జనవరి 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందిన పేద రైతు నగరం నవాజ్ ఇల్లు మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. సుమారు రెండు లక్షల వరకు ఆస్థి నష్టం జరిగింది. ఇప్పటివరకు ఏ ఒక్క ప్రభుత్వ అధికారి అక్కడికి వెళ్లి పంచనామా చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో, ఈ విషయం భారతీయ జనతా పార్టీ దృష్టికి సోమవారం రాగా కొల్చారం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఘనపూర్ హరీష్ పరామర్శించి, తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. బాధితుడికి వెంటనే ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలన్నారు. స్పందించని అధికారులు మీద చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగాయిపేట బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, బీజేపీ నాయకులు లింగం, గంగరాజ్, సాయి, శ్రీశైలం, వెంకట్, సాయిబాబా గౌడ్, పూల్ సింగ్, రమేష్, వెంకటయ్య, బీజేపీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన

వర్గల్, జనవరి 13, ప్రభాతవార్త:

ప్రతి వాహనదారుడు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం నాగారం తాండగ్రామంలో గ్రామప్రజలకు, యువకులకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గౌరారం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోతిమాత జాతరలో కాంగ్రెస్ నాయకులు


మోతిమాత ఆలయంలో కాంగ్రెస్ నేతల పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

జహీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:

జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఉప్పరపల్లి తండాలో కొలువున్న మోతిమాత జాతర ఉత్సవాల్లో సోమవారం కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార

ధ్యానమందిరం ఏర్పాటుకు కృషి

బాబుసింగ్ మహారాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కంగ్టి, జనవరి 13, ప్రభాతవార్త:
బంజారా కాశీపారదేవిలో ధ్యానకేంద్రం ఏర్పాటుకు కృషిచేయాలని కంగ్టి మండల ఆయుష్ డాక్టర్ నారాయణపాటిల్ సోమవారం పీఠాధిపతి బాబు సింగ్‌మహారాజ్ ఎంఎల్‌సీని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈధ్యానకేంద్రం అనేది ప్రతి ఒక్కరికి అవసరం అని మనస్సు నిరంతరం పరగెత్తుతున్నదని వాటిని కంట్రోల్‌చేసి జ్ఞానం వైపు పంపుతుందని ప్రతి సంత్ సాధువులు ధ్యానంచేసి తమశక్తిని పొందారని తెలిపారు. బంజారా గురువు సంత్ సేవాలాల్ మహారాజ్, అదేవిధంగా బంజారాగురువు డాక్టరు రాంరావ్‌మహారాజ్ కూడా ధ్యానం వలనే జ్ఞానం పొందారని తెలిపారు. అలాగే స్వామివివేకానంద, గౌతమబుద్ధుడు, వీరు నిత్యం ధ్యానంచేసే వారని కొనియాడారు. ధ్యానంవల్ల శారీరక ఆరోగ్యం, మానసికప్రశాంతత, ఏకగ్రత, జ్ఞాపకశక్తి, బుద్ధివికాసం, ఆత్మవిశ్వాసం కలుగుతుందని బాబు సింగ్‌మహారాజ్ తెలిపారు. వారివెంట శంకర్‌టీచర్, పరశురాం, రవీందర్, మారుతి, రమేష్‌లు, పీఠాధిపతిని కలిశారు.

వీరభద్రేశ్వర ఆలయంలో పుష్యమాసం పూజలు

సిర్గాపూర్, జనవరి 13, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని అతిపురాతనమైన వీరభద్రేశ్వరస్వామి ఆలయంలో పుష్యమాసం శుక్లపక్షం, పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఆలయ అర్చకులు శివకుమార్‌స్వామి వేదమంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో అర్చకులు స్వామివారికి పంచామృతాలు, పవిత్ర గంగాజలాలతో అభిషేకం చేసి రుద్రం, నమకం, చమకం, సహస్రనామాలతో విశేషపూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్రేశ్వరస్వామికి మహామంగళహారతి, స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందచేత

సిర్గాపూర్, జనవరి 13, ప్రభాతవార్త:
మండలపరిధిలోని బాచేపల్లిగ్రామంలో ఈనెల 19న నిర్వహించే రాధా స్వామి సత్సంగ్‌లో ఉచిత ధ్యానశిక్షణ శిబిరానికి హాజరుకావాలని కార్యక్రమ నిర్వాహకులు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డిలకు ఆహ్వానపత్రికలు అందచేశారు. గ్రామంలో కట్‌కాలువ నుంచి మధులయ్య వరకు, పెద్దమ్మ వాటర్‌ట్యాంక్ నుంచి చిలుముల సంగయ్యపొలం వరకు రేగడిభూముల వరకు ఫార్మేషన్ రోడ్లనిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఫార్మేషన్ రోడ్ల కొరకు స్పందించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపిడిఓ ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

నేటి నుంచి పాత పంటల జాతర

-వడ్డి గ్రామంలో జాతరకు ఆకురార్పణ

న్యాల్‌కల్, జనవరి 13, ప్రభాతవార్త:
జహీరాబాద్ పట్టణ శివారు పస్తాపూర్‌లోని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం నిర్వహించే పాతపంటల జాతరకు గ్రామాలు సిద్ధమయ్యాయి. 25వ పాతపంటల జాతరను మండలపరిధిలోని వడ్డిగ్రామంలో జాతరను ప్రారంభించనున్నట్లు డిడిఎస్ మహిళాసంఘాలు పేర్కొన్నాయి. ఉదయం 11గంటలకు ప్రభుత్వ అధికారులు, రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రముఖుల సమక్షంలో ప్రతిసంవత్సరం మాదిరిగా పాత పంటలజాతరను ప్రారంభించేందుకు డిడిఎస్ తగు ఏర్పాట్లు పూర్తి చేసుకుంది. మహిళాసంఘాల కథనంప్రకారం..ఈనెల 14న సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రారంభమయ్యే పాతపంటల జాతర న్యాల్‌కల్, ఝరాసంగం, జహీరాబాద్, కోహీర్‌మండలాల్లోని ఆయాగ్రామాల పాత పంటల జాతరను నిర్వహిస్తూ ఫిబ్రవరి 11న ఝరాసంగం మండలం మాచ్‌నూర్‌గ్రామంలో ముగింపు నిర్వహిస్తారు. మహిళాసంఘాల కథనం ప్రకారం...14న న్యాల్‌కల్ మండలంలోని వడ్డిలో, 16న శంశల్లాపూర్, 17న గుంజోటి, హుసెల్లి గ్రామాల్లో, 18న రేజింతల్, 20న ఝరాసంగం మండలంలోని పోట్‌పల్లిలో, 21న జహీరాబాద్ మండలంలోని అల్గోల్, 23న ఖాసీంపూర్, 24న మన్నాపూర్, 25న జాంగర్ భౌలితండా, 26న ఉప్పరపల్లితండా, 27న జాడి మల్కాపూర్, 28న ఒంటెల్‌గడ్డతండా, 29, జాడి గడ్డతండా, 30న అర్జున్‌నాయక్‌తండా, మూడ్ తండా, 31న జంలైతండా, శేఖాపూర్‌తండా, ఫిబ్రవరి 1న శేఖాపూర్, 3న కోహీర్ మండలంలోని గొట్టిగార్‌పల్లి, 4న బిలాల్‌పూర్, 5న చిల్కపల్లి, 6న బిడెకన్నె, 7న ఝరాసంగం, 11న మాచ్‌నూర్ గ్రామంలో జాతర ముగింపు కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు డిడిఎస్ మహిళాసంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు.

శివరావు శెట్కార్ సేవలు గుర్తుండిపోతాయి

శివరావుశెట్కార్ ఘాట్‌వద్ద 29వ వర్ధంతివేడుకల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపి సురేశ్‌శెట్కార్

నారాయణఖేడ్ టౌన్, జనవరి 13, ప్రభాతవార్త:
స్వాతంత్ర్య సమరయోధులు, నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు జహీరాబాద్ ఎంపి సురేశ్‌కుమార్‌శెట్కార్ తండ్రి స్వర్గీయ శివరావుశెట్కార్ నియోజకవర్గానికి చేసిన సేవలు కలకాలం గుర్తిండిపోతాయని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం శివరావుశెట్కార్ 29వ వర్ధంతి వేడుకలను మున్సిపల్‌పరిధిలోని కరస్‌గుత్తి రోడ్డులోగల శివరావు శెట్కార్ ఘాట్ వద్ద ఎంపి సురేశ్‌కుమార్‌శెట్కార్, ఉమ్మడిమెదక్ జిల్లా ప్రణాళికా సంఘం మాజీసభ్యులు నాగేష్‌కుమార్‌శెట్కార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డిలు శివరావుశెట్కార్ సమాధి వద్ద నివాళులు అర్పించి నియోజకవర్గానికి అందచేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లోని ఆయా మండలాల కాంగ్రెస్‌నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సానీక్ష చైర్మన్ శివకు మరో పురస్కారం

చిన్నశంకరంపేట, జనవరి 13, ప్రభాతవార్త:
ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్న సానీక్ష స్వచ్ఛందసంస్థ చైర్మన్ డా.శివ నాయక్‌కు మరోపురస్కారం దక్కింది. మండలపరిధి ఖాజాపూర్‌తండాకు చెందిన శివనాయక్ చేస్తున్న సేవలను గుర్తించిన ఢిల్లీలోని పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ సేవారత్న అవార్డును అందించనున్నట్లు ఆఫౌండేషన్ అధ్యక్షుడు రాజేష్‌నాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరినెలలో నిర్వ హించే సన్మానకార్యక్రమంలో అవార్డును అందించనున్నట్లు తెలిపారు.

సానీక్ష సహకారంతో కుట్టుమిషన్ అందజేత...

చిన్నశంకరంపేట, జనవరి 13, ప్రభాతవార్త:
సానీక్షఫౌండేషన్‌సహకారంతో మండలపరిధి ఖాజాపూర్‌తండాలో కుట్టు మిషన్‌ను సోమవారం అందించారు. ఖాజాపూర్‌తండా నిరుపేదకుటుంబా నికిచెందిన మౌనికకు సానీక్షఫౌండేషన్ అధినేత డా.శివనాయక్, వైష్ణవి, భార్గవ్ సిబిటిహెచ్ స్వచ్ఛందసంస్థ సహకారంతో కుట్టుమిషన్ అందించా రు. కార్యక్రమంలో మోతిలాల్, లక్ష్మీ, స్వర్ణ, రాంచరణ్ పాల్గొన్నారు.

చైనా మాంజా అత్యంత ప్రమాదకరం

-నిబంధనలు ఉల్లంఘిస్తే జైలుశిక్ష, జరిమానా
-గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్

గజ్వేల్ టౌన్, జనవరి 13, ప్రభాతవార్త:
సంక్రాంతి సంబరాల్లో భాగంగా గాలిపటాలు ఎగరవేయడం ప్రత్యేకతగా నిలుస్తుండగా, తెలిసి తెలియని కారణంగా చైనా మాంజా వినియోగంతో వన్యప్రాణులు, యువత, చిన్నారులు మృత్యువాత పడుతున్నట్లు గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్, సెక్షన్ అధికారి పవన్‌కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం చైనా మాంజాను నిషేధించడంతో గజ్వేల్ పట్టణంతో పాటు నియోజకవర్గ పరిధిలోని దుకాణాల్లో చైనా మాంజా విక్రయం అరికట్టేందుకు అకస్మిక దాతులు చేపట్టి పలు దుకాణాల్లోని చైనా మాంజాను స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. సంక్రాంతి పర్వదినాల్లో పతంగులు ఎగరవేయడం ప్రతి ఒక్కరికి ఇష్టం, అయితే గాజుపొడి, సింథటిక్, నైలాన్ తదితర పదార్థాలతో తయారుచేసే పదునైన చైనా మాంజా పక్షులు, మానవులు, పర్యావరణానికి చేటు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. చైనాలో తయారుచేసి అక్రమంగా దేశంలోకి పంపించి విక్రయిస్తున్న మాంజా ప్రమాదకరమని తెలిసినప్పటికీ కొందరు గుట్టుచాటుగా విక్రయిస్తూ ప్రాణాలు పోవడానికి కారణంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. చైనా మాంజాతో జరిగే అనర్థాలు, దుష్పరిణామాలు, పొంచి ఉన్న ముప్పు, ప్రమాదంపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకోసం యువత ముందుకు వచ్చి ప్రజల్లో చైతన్యం చేయాలని స్పష్టం చేశారు. చైనా మాంజాను ఎవరైనా అక్రమంగా విక్రయిస్తే చట్ట ప్రకారం జైలు శిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు.

చైనా మాంజాను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

రోడ్డుప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

-ఎస్ఐ అభిలాష్

ట్రాఫిక్ నిబంధనల గురించి వివరిస్తున్న ఎస్ఐ అభిలాష్

కోహెడ, అక్కన్నపేట, జనవరి 12, ప్రభాతవార్త
రోడ్డుప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోహెడ ఎస్ఐ అభిలాష్, అక్కన్నపేట ఎస్ఐ విజయ్‌భాస్కర్‌లు అన్నారు. సోమవారం జాతీయరోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కోహెడమండలంలోని సముద్రాలగ్రామంతో ఎస్ఐ అభిలాష్, అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి చౌరస్తాలో ఎస్ఐ విజయ్‌భాస్కర్‌లు వేరువేరుగా వాహనదారులు, ప్రజలకు రోడ్డుప్రమాదాలు, నివారణ, ట్రాఫిక్ నింబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. త్రిబుల్ రైడింగ్, డ్రంక్‌అండ్‌డ్రైవ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు అసలే ఇవ్వవద్దని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారితల్లితండ్రులతోపాటు వాహనయజమానులపై కేసులు నమోదుచేయడం జరుగుతుందన్నారు. ప్రతివాహనదారుడు కూడా వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అనుమతిపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కచ్చితంగా వద్ద ఉంచుకోవాలన్నారు.

నేత్రపర్వంగా ఎల్లలింగ మహారాజ్ డోలారోహణం

ఎల్లలింగ మహారాజ్‌కు డోలారోహణం మహోత్సవ దృశ్యం

మునిపల్లి, జనవరి 13, ప్రభాతవార్త:
మండలపరిధిలోని బుదేరాలో ఎల్లలింగ మహారాజ్ 122వ జయంతిని పురస్కరించుకుని సోమవారం డోలారోహణ మహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. డోలారోహణ కార్యక్రమానికి గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 365 ఎల్లలింగ ఆశ్రమాలలో డోలారోహణ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజకుమార్ పాటిల్, రఘునందన్, నేతి చిన్నఅంజన్న, మురళిధర్, మల్లేశం, సిద్దప్ప, కోటసంగన్న, బక్కన్న, సురేష్, నారాయణరెడ్డి, బస్వరాజ్‌స్వామి, మారుతి, సంగయ్య పాల్గొన్నారు.

ఏడుపాయల్లో ఘనంగా పల్లకి సేవ

పాపన్నపేట, జనవరి 13, ప్రభాతవార్త:
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గాభవానీమాత ఆలయంలో పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పల్లకిసేవను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని మూలవిరాట్ విగ్రహానికి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవవిగ్రహాన్ని అందంగా అలంకరించి పల్లకిలో ప్రతిష్ఠించుకుని పూజాకార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని స్మరిస్తూ బాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ మంటపం నుంచి రాజగోపురం శివాలయం ముందు నుంచి ఆలయం వరకు ఊరేగించి ఆలయం వరకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ చంద్రశేఖర్, ఆలయసిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసశర్మ, యాదగిరి, రవి, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర మహాసభలకు సిద్ధమవుతున్న కళాకారులు

సిపిఎం రాష్ట్ర మహాసభలకు సిద్ధమవుతున్న కళాకారులు

చౌటకూరు, జనవరి 13, ప్రభాతవార్త:
ఈనెల 25వ తారీఖు నుంచి 28వ తేదీ వరకు జరిగే సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలకు కాళాకారులు సిద్ధం అవతున్నారు. సోమవారం మండలపరిధిలోని శివంపేటలో ప్రజానాట్యమండలి కమిటీ జిల్లాకార్యదర్శి ఎ.నాగభూషణం ఆధ్వర్యంలో కళాకారులు సిద్ధం అవుతున్నారు. ఈసందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.లక్ష్మణ్, బి.సత్యనారా యణ, మండలకమిటఅ బాధ్యులు బీరప్ప, బి.శ్రీను, బి.మల్లేష్, ఎం.పాండు, ఎ.నవీన్, బి.దేవయ్య, కె.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

జెయన్‌టియు కళాశాలను పర్యవేక్షించిన వైస్‌చాన్స్‌లర్

జెయన్‌టియూ కళాశాలను పర్యవేక్షిస్తున్న యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్

చౌటకూరు, జనవరి 13, ప్రభాతవార్త:
మండలపరిధిలోని జెయన్‌టియు సుల్తాన్‌పూర్ కళాశాలను సోమవారం యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ వి.బాలక్రిష్ణారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. కళాశాలకు చేరుకున్న బాలక్రిష్ణారెడ్డి, వెంక టేశ్వరావులు కళాశాల ఆవరణలోని సోలార్‌ప్లాంట్, వసతిగృహం, మంజీరా వాటర్ ఆర్‌ఓ ప్లాంట్‌లను పరిశీలించారు. కళాశాల ఉద్యోగులతో వైస్‌చాన్స్‌లర్ మాట్లాడి కళాశాల అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.నర్సింహారావు, ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సునీతారెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ రాఘవేందర్‌రావు, విభాగాధిపతులు ఆచార్య శ్రీనివాసులు, ఆచార్య ప్రసన్నలక్ష్మి, ఆచార్య రజనీష్, ఆచార్య చంద్ర శేఖరయ్య, ఆచార్య సునీత, ఆచార్య జోషిశ్రీపాద, సిబ్బంది పాల్గొన్నారు.

మోతిమాతను దర్శించుకున్న మాజీ ఎంపి



మోతిమాత జాతరలో పాల్గొన్న మాజీ ఎంపి బిబి పాటిల్

జహీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:
మొగుడంపల్లి మండలపరిధిలోని ఉప్పరపల్లితండాలో కొనసాగుతున్న మోతి మాతజాతరను సొమవారం మాజీ ఎంపి బిబిపాటిల్ పాల్గొని, ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాతరకు చేరుకున్న మాజీ ఎంపి బిబిపాటిల్‌ను ఆలయకమిటీ అధ్యక్షులు కిషన్‌సింగ్ రాథోడ్, గోపాల్‌లు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గొల్ల భాస్కర్, కృష్ణారెడ్డి, సుధీర్‌బండారి, పూల సంతోష్ పాల్గొన్నారు.

నేటి నుంచి డిడిఎస్ పాతపంటల జాతర

-విలేకరులతో డిడిఎస్ మహిళా సంఘాలు

విలేకరులతో మాట్లాడుతున్న డిడిఎస్ మహిళా సంఘం సభ్యులు

జహీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:
డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్) ఆధ్వర్యంలో 30వ పాతపంటలజాతరను మంగళ వారం న్యాల్‌కల్ మండలంలోని వడ్డిగ్రామంలో ప్రారంభించనున్నట్లు డిడిఎస్ మహిళాసంఘాల బాధ్యులు పేర్కొన్నారు. సోమవారం పట్టణశివారు లోని పస్తాపూర్‌లోని డిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహిళా సంఘాల బాధ్యులు మాట్లాడుతూ డిడిఎస్‌ను 4 దశాబ్దాల క్రితం మాజీడైరెక్టర్ కీర్తిశేషులు సతీష్ ఆధ్వర్యంలో సంస్థను స్థాపించినట్లు గుర్తుచేశారు. డిడిఎస్ ఏర్పడ్డాక నియోజకవర్గంలో ప్రతి సంవత్స రం సంక్రాంతి పర్వదినాన పాతపంటల జాతరను నిర్వహిస్తూవస్తున్నామన్నారు. పాతపంటలసాగుతో కలిగే ప్రయోజనాలను వివరిస్తూ గ్రామాల్లో పాతపంటల జాతరను నిర్వహిస్తున్నామని, పాత పంటల విత్తనాలను అందంగా అలంకరించి ఎడ్ల బండ్లపై ఉంచి ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 14న సంక్రాంతి పర్వదినం రోజున న్యాల్‌కల్ మండలంలోని వడ్డి గ్రామంలో ప్రారంభమయ్యే పాత పంటల జాతరను న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్, జహీరాబాద్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తూ ఫిబ్రవరి 11వ తారీఖున పస్తాపూర్‌లో జాతర ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు భోగి పండగను పురష్కరించుకుని సంస్థ ఆవరణలో భోగిమంటలు వేసి పండగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో డిడిఎస్ మహిళా సభ్యులు చంద్రమ్మ, స్వరూప, మంజుల, పూలమ్మ, మాణిక్యం పాల్గొన్నారు.

కేతకి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపి



కేతకి ఆలయాన్ని దర్శించుకుంటున్న మాజీ ఎంపి బిబి పాటిల్

ఝరాసంగం, జనవరి 13, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువున్న శ్రీకేతకిసంగమేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం మాజీ ఎంపి బిబి పాటిల్ దర్శించుకున్నారు. ఆలయానికిచేరుకున్న బిబి పాటిల్ అమృత గుండంలో పాదప్రక్షాళన చేసుకోగా, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో మాజీ ఎంపి బిబి పాటిల్ శివలింగానికి రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలను వేదమంత్రాలతో నిర్వహించారు. అర్చకులు మాజీఎంపికి ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందచేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శివరుద్రప్ప, ఆలయ ప్రధాన అర్చకులు బసయ్యస్వామి, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా శ్రీకాంత్

నియామకపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

హుస్నాబాద్ రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:
కోహెడమండలం సముద్రాలగ్రామంలో సోమవారం అంబేద్కర్ సంఘం కార్యవర్గ సమావేశాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చింతకింది శంకర్, జాతీయ మాలమహానాడు నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కనగండ్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా కొండని శంకర్, వేల్పుల హరీష్, ప్రధాన కార్యదర్శిగా ఆరె శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా కొండని సంతోష్, కొండని సురేష్, కోశాధికారిగా కొండని అనిల్, ప్రచారకార్యదర్శిగా కొండని శ్రీనాద్, సంఘం గౌరవ అధ్యక్షులుగా చింతకింది సింగరయ్య, ఆరె ఎల్లయ్య, కాత లింగయ్యతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శంకర్ ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్రకమిటీ ఆదేశాల మేరకు ఈకమిటీని నియమించడం జరిగిందని స్పష్టచేశారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యవర్గ సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

వీరభద్రస్వామిని దర్శించుకున్న జాతీయ మాలమహానాడు నాయకులు

ఎస్ఐ అభిలాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాలమహానాడు నాయకులు

కోహెడ, జనవరి 13, ప్రభాతవార్త:
మండలంలోని సముద్రాలగ్రామంలో జరిగిన శ్రీభద్రకాళి సమేత వీర భద్రస్వామి కళ్యాణమహోత్సవానికి జాతీయ మాలమహానాడు హుస్నా బాద్ నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిషోర్ సంఘం నాయకులతో కలసి హాజరయ్యారు. బందోబస్తు నిర్వహిస్తున్న కోహెడ ఎస్ఐ అభిలాష్‌ను కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామివారిని దర్శించు కున్నవారిలో మాలమహానాడు గ్రామశాఖ ప్రధానకార్యదర్శి ఆరె శ్రీని వాస్, కోశాధికారి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి అజయ్, సంఘం సలహాదారులు తదితరులు ఉన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మునిపల్లి, జనవరి 13, ప్రభాతవార్త:
అనారోగ్యంతో ఉన్నవారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైనచికిత్స అందుకునేందుకు సిఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణీ చేశారు. అర్హులకు 15, 62,500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అంద చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సతీష్, మాజీ ఎంపిపి రాంరెడ్డి, నాయకులు టి.సంగమేశ్వర్, ఏఎంసిడైరెక్టర్ మహేష్‌కురుమ, విఠల్‌రెడ్డి, శంకరయ్య, గుడ్డు పటేల్, సంగమేశ్వర్, వీరన్న, నారాయణ, వెంకటేశం, గోపాల్, కృష్ణకుమార్, ప్రశాంత్, డి ఖలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

జాతీయరహదారి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. తృటిలో తప్పిన పెనుప్రమాదం..

ప్రమాదసూచికలు లేకపోవడంతో అదుపుతప్పిన బస్సు

కోహెడ, జనవరి 13, ప్రభాతవార్త:
ఎల్కతుర్తి నుండి సిద్ధిపేట వరకు జరుగుతున్న జాతీయరహదారి విస్త రణ పనుల్లో కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్ల పెద్దప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. కోహెడమండలం బస్వాపూర్‌గ్రామశివారు లో వరంగల్ డిపోకు చెందిన ఆర్టీసీ అద్దెబస్సు సిద్ధిపేట నుండి దాదాపు డెబ్బైమంది ప్రయాణికులతో హన్మకొండ వైపు వస్తుండగా అదేదారిలో జరుగుతున్న రోడ్డుపనులలో ఎలాంటి హెచ్చరికల బోర్డు ఏర్పాటు లేకపోవడంతో ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయిన డ్రైవర్ బస్సు రోడ్డుపక్కకు దిగడంతో ఒకేపక్కకు ఒరిగిపోయింది. వెంటనే డ్రైవర్ అప్రమత్తమై బ్రేకులు వేయడంతోనే పెద్దప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఈబస్సులో దాదాపు 70మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా బండి అదుపుతప్పడంతో పండగపూట ఇళ్లకు వెళ్తుంటే ప్రాణాలు పోయినంత పనైందని ప్రయాణికులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. అయితే ఈజాతీయరహదారి కాంట్రాక్టర్‌తో పాటు సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.